క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నారాయణపేట: జిల్లా కేంద్రంలోని సివిల్‌లైన్ –1 ఫీడర్ మరమ్మతు పనుల నిమిత్తం శుక్రవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని స్థానిక ఏఈ మహేష్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని ఏఈ కోరారు.

కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన తహసీల్దార్



కృష్ణా: మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని గురువారం తహసీల్దార్ దయాకర్‌రెడ్డి సందర్శించారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఇబ్బందులు లేకుండగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెండురోజుల క్రితం ఈ కొనుగోలు కేంద్రంలోని రైతులు అధికారుల నిర్లక్ష్యంపై నిరసన తెలియజేయడంతో స్పందించిన తహసీల్దార్ తగిన చర్యలు తీసుకున్నారు. ఐకేపీ అధికారులు, రైతులు ఉన్నారు.

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ



ఊట్కూరు: మండలంలోని ఎడివెల్లి ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన కీశే ఉప్పరి హన్మంతు జ్ఞాపకార్థం వారి కుమారులు ఉప్పరి శేఖర్ విద్యార్థులకు 50 ప్లేట్లను పంపిణీ చేశారు. హెచ్ఎం కల్పన, మల్లేష్, నరేష్‌గౌడ్, అనిత, అంగన్‌వాడీ టీచర్ చంద్రకళ, మల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు



నారాయణపేట టౌన్: పట్టణంలోని సద్గురు అవధూత నర్సింహస్వామి మఠంలో రుక్మిణి పాండు రంగస్వామివారికి గురువారం కార్తీక మాసం పూజలు మహిళలు వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు.. ఆలయ అర్చకులు వేదమంత్రాలతో అమ్మవారి మూలవిరాట్ విగ్రహాలకు అభిషేకం, మహా మంగళహారతి నిర్వహించారు. అనంతరం భక్తులు తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు భక్తులు పాల్గొన్నారు.

చైతన్య రథయాత్రకు ప్రత్యేక పూజలు



మద్దూరు: మండలంలోని పాతబస్టాండ్ ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో హిందు చైతన్య రథయాత్రకు గ్రామస్తులు గురువారం రాత్రి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు. ధర్మజాగరణ సమితి, ఉమ్మడి పాలమూరు విభాగ్ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో భజనలు, హనుమాన్ చాలీసా పారాయణం, తదితర కార్యక్రమాలు చేపట్టాలనే ఉద్దేశంతో రథ యాత్ర చేపట్టినట్లు నాయకులు రఘు, కాళప్ప, విజయ్‌రెడ్డిల తెలిపారు. గ్రామస్తులు అంబర్ నాథ్, రఘు, కృష్ణయ్య, సాయిలు, కాశీ, భరత్, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

వేరుశనగ పంట పరిశీలన



కోస్గి రూరల్: గుండుమాల్ మండల పరిధిలో సాగుచేసిన వేరుశనగ పంటలను గురువారం మండల వ్యవసాయ శాఖ అధికారిణి రేష్మారెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంట తొలిపూత దశలో ఉన్నందున ఎకరాకు 200కిలోల జిప్సం చల్లుకోవాలని సూచించారు. ఇతర లోపాలను గుర్తించి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. కార్యక్రమంలో ఏఈఓలు తిరుపతి, హర్షవర్ధన్, నరేందర్‌తోపాటు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



కోస్గిలో..



మరికల్‌లో..



మాగనూర్‌లో..

ఘనంగా బాలల దినోత్సవం

సాక్షి, నెట్‌వర్క్: నేటి బాలలే రేపటి పౌరులని, వారిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఉపాధ్యాయులు, పలువురు వక్తలు అన్నారు. గురువారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా పలు పాఠశాలల్లో మాజీ ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ మేరకు..ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు పలు అంశాల్లో పోటీలు నిర్వహించి, విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. నాచారం ప్రాథమికోన్నత పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదివి భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు.

● నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్‌కుమార్‌రెడ్డి నోట్‌పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు.

● మాగనూర్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ మురళీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. నెహ్రూ ఆశయాలను విద్యార్థులంతా స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు.



మక్తల్‌లో బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న లయన్స్‌క్లబ్ సభ్యులు

భాషపై పట్టు సాధించాలి



చిన్నారుల ప్రదర్శనను తిలకిస్తున్న కలెక్టర్

ధన్వాడ: విద్యార్థులు భవిష్యత్‌లో ఉద్యోగ సాధన కోసం తెలుగుతో ఆటు ఆంగ్లభాషపై కూడా పట్టు సాధించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో కుర్వవాడా పాఠశాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాలల దినోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ మేరకు.. విద్యార్థులు ఇచ్చిన ప్రదర్శనను వీక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కంసాన్‌పల్లి గ్రామ పాఠశాల చిన్నారులు ఇంగ్లిష్‌లో మాట్లాడడం తనకి ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు సక్రమంగా బడికి వెళ్తున్నారా? లేదా ఎలా చదవుకుంటున్నారనే విషయాలపై దృష్టి పెట్టాలన్నారు. మంచి ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. సెక్టోరియల్ అధికారి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



పేటలో పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు



కొత్తపల్లి మండలం నిడ్జింత పాఠశాలలో



దామరగిద్దలో

ఎంపీ డీకే అరుణను అడ్డుకోవడం సరికాదు



మాట్లాడుతున్న నాయకులు బంగ్లా లక్ష్మికాంత్‌రెడ్డి

మక్తల్: లగచర్ల వివాదంలో రైతులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోమని.. రైతులను పరామర్శించేందుకు వెళ్తున్న ఎంపీ డీకే అరుణను అడ్డుకోవడం సరికాదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మికాంత్‌రెడ్డి అన్నారు. గురువారం మక్తల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేవంలో ఆయన మాట్లాడారు. సీసీఎం రేవంత్ సొంత నియోజకవర్గంలో ఫార్మా కంపెనీ ఏర్పాటుకు వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమం నడుస్తుంటే అక్కడి రైతులపై అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. దీనిని ప్రశ్నించేందుకు వెళ్తున్న డీకే అరుణను నియోజకవర్గంలో పర్యటించకుండా అడ్డుకోవడం ముమ్మాటికి తప్పేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు తీసుకోవడం మానుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కన్వీనర్ కర్నిస్వామి, బాల్‌రాంరెడ్డి, ప్రసన్నరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, జయనంద్‌రెడ్డి పాల్గొన్నారు.

సమగ్ర సర్వేను వేగవంతం చేయాలి



సర్వేను పరిశీలిస్తున్న శిక్షణ కలెక్టర్ గరిమనరుల

మరికల్: మండలంలో కొనసాగుతున్న కుల గణన సర్వేను ఎన్యూమరేటర్లు వేగవంతం చేయాలని శిక్షణ కలెక్టర్ గరిమనరుల అన్నారు. గురువారం మండలంలో కొనసాగుతున్న సర్వేను ఆమె పరిశీలించారు. ఈమేరకు.. ఆమె మాట్లాడుతూ.. సర్వేలో ఏమైనా సమస్యలు ఉంటే వాటిని మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకొస్తే వాటిని నివృత్తి చేస్తామని ఎన్యుమరేటర్లకు సూచించారు. కుటుంబ సభ్యుల వద్ద పూర్తి వివరాలతో కూడిన అంశాలను అడిగి రాయాలని సూచించారు. ప్రభుత్వం చూయించిన 75అంశాలు తప్పకుండా ఉండాలన్నారు. అలాగే ఆలస్యం చేయకుండా సర్వేను వేగవంతం చేయాలని తెలిపారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

దామరగిద్ద: మండలంలోని విఠలపూర్ గ్రామ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని శిరీష అండర్ –14 వాలీబాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం ఆశన్న, పీడీ వేణుగోపాల్ తెలిపారు. ధన్వాడ మండలంలో ఇటీవల జరిగిన ఉమ్మడి జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. ఈ నెల 16న మెదక్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి, జగదీష్, ప్రేమ్‌నాథ్, అనిల్, రవికుమార్ పాల్గొన్నారు.

మద్దూరు: రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు మండలంలోని బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన కే. అరుణ్‌కుమార్ ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ వెంకటప్ప గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కోస్గి: మండల పరిధిలోని సర్జఖాన్‌పేట జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి శ్రీహరివర్ధన్ ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పీడీ నర్సింహులు తెలిపారు.



దామరగిద్దలో విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక..

నారాయణపేట: అండర్ –17 జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా కేంద్రంలోని గురుకులలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని శివమణి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ యాదమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెలలో 7నుంచి 9వరకు మహబూబ్‌నగర్ జిల్లా రాచాలలో జరిగిన పోటీలలో ప్రతిభకనబర్చడంతో ఉత్తరప్రదేశ్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపార

మధుమేహంపై అవగాహన

ఊట్కూరు: మండలంలోని ఓబులాపూర్‌లో పీహెచ్‌సీలో గురువారం ప్రపంచ డయాబెటీస్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ మేరకు.. డాక్టర్ వినోద్ డయాబెటీస్ వ్యాధిపై రోగులకు అవగాహన కల్పించారు. రోగి తీసుకునే ఆహారం, వ్యాధి లక్షణాలు, నివారణ మందులు, రక్త పరీక్షలపై రోగులకు వివరించారు. పలువురు రోగులకు రక్త పరీక్షలుచేసి మందులు అందజేశారు. వైద్యసిబ్బంది విజయ్‌కుమార్, శైలజ, నర్సింహులు, నరేష్ పాల్గొన్నారు.

నారాయణపేట టౌన్: నిత్యం యోగ, ధ్యానం చేయాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మల్లికార్జున్ అన్నారు. గురువారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ డయాబెటీస్ దినోత్సవం సందర్భంగా జిల్లా ఆస్పత్రిలో నిర్వహించిన ఉచిత మెగా శిబిరంలో వందమందికి పైగా పాల్గొన్నారు. ప్రముఖ జనరల్ ఫిజీషియన్ గందె కార్తీక్ కుమార్ వైద్యపరీక్షలు నిర్వహించి తగిన సూచనలు అందించారు. కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి డాక్టర్ ప్రసాద్ శెట్టి, డాక్టర్ గీత, డాక్టర్ పద్మకళ, రాజేష్ తదితరులు ఉన్నారు.



పేటలో వైద్యపరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

ఆర్థిక సాయం అందజేత



ఊట్కూరు: మండలానికి చెందిన దినపత్రిక విలేకర్ మహమ్మద్‌వశీం కొన్ని రోజులుగా క్యాన్సర్ వ్యాధితో చికిత్స పొందుతుండడంతో గురువారం నారాయణపేటకు చెందిన ఉర్దూ రిపోర్టర్‌లు రూ. 10వేల నగదును బాధిత కుటుంబానికి అందజేసినట్లు జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డికి అందించారు. కార్యక్రమంలో మైమూద్‌సుద్దికి, మహమ్మద్‌తకీ, ఆర్తిక్, సల్మాన్, రఘు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం



కోస్గి: జిల్లాలోని గ్రంథాలయాల్లో నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయ్ కుమార్ సూచించారు. ఈ మేరకు గురువారం స్థానిక గ్రంథాలయంలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలకు హాజరయ్యారు. అనంతరం గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. ఈ నెల 20వతేదీ వరకు విద్యార్థులకు పలు అంశాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. గ్రంథాలయ నిర్వాహకులు నర్సింహులుతోపాటు పలువురు పాల్గొన్నారు.

అందుబాటులో వరి విత్తనాలు

మద్దూరు: పీఏసీఎస్ దమ్‌గాన్‌పూర్‌లో ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులకు వరి విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు చైర్మన్ నర్సింహ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సన్నరకం సీడ్స్ వరి-2(కేఎన్ఎం-1638) 25కేజీ బస్తా రూ.1,005, దొడ్డురకం సీడ్స్ ఎంటీయూ-1010 బస్తా 25 కేజీలు రూ.995కు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. అవసరమైన రైతులు పీఏసీఎస్ కార్యదర్శి భాస్కర్‌గౌడ్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

బాలుర వాలీబాల్ టోర్నీ పరిశీలకుడిగా సాయినాథ్

నారాయణపేట: ఈ నెల 17నుంచి 19వరకు చేగుంట మెదక్ జిల్లాలో జరిగే స్కూల్ గేమ్స్ అండర్-14 బాలుర వాలీబాల్ తెలంగాణ రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌కు అబ్జర్వర్‌గా ఊట్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ టీచర్ సాయినాథ్ ఎంపికయ్యారు. జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు వెంకటప్ప, బాలరాజ్ , క్రీడాభిమానులు అభినందనలు తెలిపారు.

డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న ఎంటీఓ ఆర్ఎస్ఐ శివ శంకర్

నారాయణపేట: ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని ఎంటీఓ ఆర్ఎస్ఐ శివ శంకర్ సూచించారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని ట్రైనింగ్ సెంటర్‌లో పోలీస్ మోటార్‌వాహన డ్రైవర్లకు ఒకరోజు శిక్షణ నిర్వహించారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. జిల్లా పోలీస్‌స్టేషన్‌లో పెట్రోల్ కార్ విధులు నిర్వర్తించే వాహన డ్రైవర్లు పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉండాలని, రాత్రి పెట్రోలింగ్ చేసే సమయంలో తమకు కేటాయించిన పోలీస్‌స్టేషన్ పరిధిలో నిర్విరామంగా పెట్రోలింగ్ నిర్వహిస్తూ నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలన్నారు. వాహనాలకు ఏదైనా సమస్య వస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎమర్జెన్సీ సమయంలో ఉన్నత అధికారులకు వాహనాన్ని అందుబాటులో ఉండేవిధంగా చూసుకోవాలని తెలిపారు. వాహనాన్ని నడిపే సమయంలో ప్రతి ఒక్కరూ నీట్ టర్ఔట్ యూనిఫామ్ కలిగి ఉండాలని, డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండి సైన్ బోర్డ్స్‌పై పూర్తిఅవగాహన కలిగి ఉండాలని సూచించారు. మత్తుపదార్థాలు సేవించి వాహనాన్ని నడపొద్దని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ మోటార్ వాహన డ్రైవర్లు, పోలీస్ కంట్రోల్ రూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ అశోక్‌బాబు

మాగనూర్: వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎస్ఐ పి. అశోక్‌బాబు అన్నారు. గురువారం మండలంలోని పోలీస్టేషన్ పరిధిలో పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు మద్యపానం తాగి వాహనాలు నడపొద్దన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదుచేస్తామన్నారు. వాహనాదారులు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపొద్దని, వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించారించాలని తెలిపారు. ర్యాస్ డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు. కార్యక్రమంలో సిబ్బంది శివ తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్లం అంటే భయం వద్దు



మాట్లాడుతున్న ఫౌండేషన్ ప్రతినిధి యధునంద్

కోస్గి రూరల్: ఆంగ్లం అంటే విద్యార్థులు భయం వీడి తరచు ఆంగ్లంలో మాట్లాడుతూ ఉంటే నేర్చుకోవడం సులభమవుతుందని అలోకిత ఫౌండేషన్ క్లబ్ రాష్ట్ర ప్రతినిధి యధునంద్ అన్నారు. గురువారం బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన బాలల దినోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.. ఆంగ్లంలో చక్కగా మాట్లాడటం నేర్చుకుంటే ప్రపంచంలో ఎక్కడికి వెళ్లిన విజయం సాధిస్తారన్నారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేశ్వరి, రాజేందర్‌రావు, శ్రీనివాస్‌రావు, నాగరాజు, సుజాత తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి సహకరించాలి



సైన్స్ పరికరాలను అందించిన పూర్వ విద్యార్థులు

నర్వ: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి పూర్వ విద్యార్థులు సహకరించాలని జీహెచ్ఎం రామకృష్ణ అన్నారు. గురువారం పాఠశాల 2000–01 సంవత్సరంలో పదోతరగతి చదవిన పూర్వ విద్యార్థులు సైన్స్ అవసరాల కోసం ల్యాబ్‌కిట్‌లు అందజేశారు. సైన్స్ పరికరాలను అందించిన పూర్వ విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

బెక్కర్‌పల్లిలో ఆధ్యాత్మిక శోభ



మాజీ ఎమ్మెల్యే చిట్టెంను సన్మానిస్తున్న గ్రామస్తులు



నాభిశిలలతో బెక్కర్‌పల్లి గ్రామ యువకులు

నర్వ: మూడు రోజులుగా బెక్కర్‌పల్లి గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. గ్రామ లింగమయ్య ఆలయ ఆవరణలో ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేరకు.. రుత్వికుల వేదమంత్రాల మధ్య గ్రామంలో ఊరేగింపు చేపట్టి, అనంతరం ఆలయ ఆవరణలో ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. అనంతరం నాగదేవత మూర్తులు, నాభిశిలలను అర్చకులు ప్రతిష్ఠించారు. అనంతరం దేవతామూర్తుల విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఉత్సవాలను తిలకించేందుకు ఆయా పార్టీల నాయకులు, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పాల్గొని దర్శించుకున్నారు. వీరికి నిర్వాహకులు శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

ముమ్మరంగా బీజేపీ సభ్యత్వ నమోదు



నారాయణపేటలో సభ్యత్వనమోదు చేయిస్తున్న నాయకులు

నారాయణపేట: మండలంలోని ఆంత్వార్‌లో గురువారం బీజేపీ సభ్యత్వ నమోదును ముమ్మరంగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీజేపీ మండల అధ్యక్షుడు సాయిబన్న మాట్లాడుతూ.. ధర్మరక్షణ, దేశ హితం కోసం బీజేపీలో చేరి ప్రధాని మోదీకి బాసటగా నిలవాలని కోరారు. దేశ అభివృద్ధి బీజేపీకే సాధ్యమన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు రామకృష్ణ, బీజేవైఎం మండల అధ్యక్షుడు కార్తీక్, ఏ. భాస్కర్‌గౌడ్ గ్రామ కమిటీ నాయకులు శివశంకర్‌గౌడ్, శీను, నర్సింహ, రెడ్డప్ప పాల్గొన్నారు.

ధన్వాడ: కేంద్ర ప్రభుత్వ ప్రవేశ పెట్టిన పథకాలు అర్హులందరికీ ఇంటింటికీ చేరేలా గ్రామస్థాయి కార్యకర్తలు కృషి చేయాలని జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాల్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో బూత్‌స్థాయి నాయకులు సభ్యత్వ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. బూత్‌స్థాయి నాయకులు సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలు గ్రామస్థాయిలో ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు మాకం సురేందర్, రాఘవేందర్, శివరాజు, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చారిత్రక విషయాలపై అవగాహన



చంద్రగఢ్ కోట వద్ద డిగ్రీ కళాశాల విద్యార్థులతో అధ్యాపకులు

ఆత్మకూర్: విద్యార్థులు చదువుతో పాటు చారిత్రాత్మక విషయాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గోపాల్ అన్నారు. గురువారం కమిషనరేట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు యువ టూరిజం, తెలంగాణ దర్శిణిలో భాగంగా ఒకరోజు విజ్ఞానయాత్ర సందర్భంగా విద్యార్థులు అమరచింత మండలంలోని చంద్రగఢ్ కోటను సందర్శించారు. ఈసందర్భంగా చంద్రఘఢ్ కోట విశిష్టతను అధ్యాపకులు విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్‌రెడ్డి, అధ్యాపకులు ఎండీ షకీల్‌అహ్మద్, చక్రపాణిరెడ్డి, లత, రవికుమార్, అంజలన్న, బాలరాజు, గిరిధర్ పాల్గొన్నారు.